# జాతీయాదాయం

1. జాతీయాదాయం అంటే?

జ. ఏడాది కాలంలో ఒక దేశంలో ఉత్పత్తి అయిన అంతిమ వస్తు సేవలను, వాటి మార్కెట్ ధరలతో లెక్కించగా వచ్చేది.

2. జాతీయాదాయాన్ని నిర్ణయించే అంశాలు లేదా కారకాలు ఏవి?

జ. 1. సహజ వనరులు/ప్రకృతి వనరులు
2. శ్రమ/శ్రామికులు, 3.మూలధనం /పెట్టుబడి
4.వ్యవస్థాపన/వ్యవస్థాపకులు/నిర్వాహకులు

3. జాతీయాదాయ గణనలోకి తీసుకునేవి?

జ. ముడిపదార్థాలు, సగం తయారైన వస్తువులు, మాధ్యమిక వస్తువులు

4. జాతీయాదాయం గణించడానికి ఆర్థిక వ్య వస్థను ఎన్ని రంగాలుగా వర్గీకరించారు?

జ. 1. ప్రాథమిక రంగం, 2. ద్వితీయ రంగం, 3. తృతీయ రంగం.

5. ప్రాథమిక రంగంలోకి వచ్చేవి?

జ. వ్యవసాయం, పశు సంపద, అటవీ సంపద, మత్స్య సంపద, గనులు, క్వారీలు

6. ద్వితీయ రంగం పరిధిలోకి వచ్చేవి?

జ. తయారీ, నిర్మాణం,విద్యుత్, గ్యాస్, నీటి సరఫరా

7. తృతీయ రంగం పరిధిలో వచ్చేవి?

జ. వర్తకం, వాణిజ్యం, హోటళ్లు, రెస్టారెంట్లు, బ్యాంకింగ్, ఇన్సూరెన్స్, రియల్ ఎస్టేట్స్, ట్రాన్స్‌పోర్టేషన్, కమ్యూనికేషన్, స్టోరేజ్, వ్యక్తిగత, సామాజిక సేవలు మొదలైనవి.

8. జాతీయ ఆదాయాన్ని గణించే సంస్థ? (2008, గ్రూప్-2)

జ. C.S.O. (Central Statistical Organisation) 1951లో ఏర్పాటు చేశారు.

9. రాష్ట్ర ఆదాయాన్ని గణించే సంస్థ?

జ. D.E.S. (Directorate of Economics & Statistics)1971లో ఏర్పాటు చేశారు.

10. భారతదేశంలో జాతీయాదాయాన్ని తొలి సారి లెక్కించింది?

జ. దాదాబాయ్ నౌరోజీ – 1868

11. దాదాబాయ్ నౌరోజీ రాసిన గ్రంథం?

జ. "Poverty and Unbritish Rule in India"- ఈ గ్రంథంలో భారతదేశ సంపదను బ్రిటిషర్లు ఎలా దోచుకున్నారో వివరించారు.

12. దాదాబాయ్ నౌరోజీ గణాంకాల ప్రకారం ఆదాయం?

జ. జాతీయాదాయం ₹ 340 కోట్లు

తలసరి ఆదాయం – ₹ 20/-

13. ప్రారంభంలో సీఎస్‌ఓ గణాంకాలను ఏమని పిలిచేవారు?

జ. వైట్ పేపర్

14. సీఎస్‌ఓ గణాంకాలను 1977 నుంచి ఏమని పిలుస్తున్నారు?

జ. NAS - National Accounts and Statistics

15. కేంద్ర గణాంక శాఖ (C.S.O.) ఏ శాఖలో భాగంగా పని చేస్తుంది?

జ. ప్రణాళికా మంత్రిత్వ శాఖ

16. వాస్తవ/నిజ జాతీయాదాయం అంటే ఏమిటి? (Real National Income)

జ. ప్రస్తుత సంవత్సర ఉత్పత్తిని, ఆధార సంవత్సర ధరలతో గుణించగా వచ్చేది.

**$RNI = Q_1 \times P_0$**

**RNI = Real National Income**

**$Q_1$ = Present Year Production**

**$P_0$ = Base Year Price**

17. నామమాత్రపు జాతీయాదాయం అంటే ఏమిటి? (Nominal National Income)

జ. ప్రస్తుత సంవత్సర ఉత్పత్తిని, ప్రస్తుత సంవత్సర లేదా మార్కెట్ ధరలతో గుణించగా వచ్చేది.

**Nominal National Income = $P_1Q_1$**

**$P_1$ = Present Year Price**

**$Q_1$ = Present Year Production**

18. వాస్తవ (నిజ) జాతీయాదాయం =?

జ. $$\frac{\text{నామమాత్రపు జాతీయాదాయం}}{\text{ధరల సూచి}} \times 100$$

19. ధరల సూచి?

జ. $$= \frac{P_1}{P_0} \times 100$$

$P_1$ = ప్రస్తుత సంవత్సర ధర

$P_2$ = గత సంవత్సర ధర

20. జాతీయాదాయాన్ని శాస్త్రీయంగా లెక్కిం చింది?

జ. వి.కె.ఆర్.వి.రావు (1931-32)

21. జాతీయాదాయాన్ని ఎక్కువసార్లు గణిం చింది?

జ. ఫ్రిండ్లే సిర్రస్ – 3 సార్లు (1911, 1922, 1931)

22. జాతీయాదాయ కమిటీ (National Income Committee)ని ఎప్పుడు ఏర్పాటు చేశారు? **జ. 1949**

23. జాతీయాదాయ కమిటీ అధ్యక్షుడు?

**జ. పి.సి. మహల్‌నోబిస్**

**(సభ్యులు– వి.కె.రావు, డి.ఆర్.గాడ్గిల్)**

24. ప్రాతిపదిక సంవత్సరం (Base Year) అంటే?

**జ. ఎలాంటి ఒడిదుడుకులు లేని ఆర్థిక సం వత్సరం. దీనినే 'ఆధార సంవత్సరం' అంటారు.**

25. భారతదేశంలో తీసుకున్న తొలి ఆధార సంవత్సరం? **జ.1948–49**

26. జాతీయాదాయ గణనకు ప్రస్తుతం ఉపయోగిస్తున్న ఆధార సంవత్సరం? **జ. 2004–2005**

27. ఆధార సంవత్సరం ధరల ఆధారంగా జాతీయాదాయాన్ని లెక్కించినట్లయితే దానిని ఏమంటారు?

**జ. వాస్తవ లేదా నిజ జాతీయాదాయం**

28. జాతీయాదాయంలోని భాగాలు?

**జ. C + I + G + (X – M)**

**C - Consumption - వినియోగం**

**I - Investment - పెట్టుబడి**

**G - Government Expenditure - ప్రభుత్వ పెట్టుబడి/వ్యయం**

**X - Exports M - Imports**

29. వినియోగం అంటే?

జ. **ప్రత్యక్షంగా మన కోరికలను తీర్చే వస్తు సేవలపై చేసే ఖర్చు.**

**ఉదా:** ఆహార పదార్థాలు, వస్త్రాలు, విద్య, వైద్య, సేవలు మొదలైనవి.

30. జాతీయాదాయంలో ఎక్కువ భాగం ఉండేవి?

**జ. వినియోగం (వస్తు, సేవల వినియోగం)**

31. వినియోగ వ్యయం దేనిపై ఆధారపడి ఉంటుంది? **జ. ఆదాయస్థాయిపై**

32. వినియోగ ఫలం అంటే?

**జ. ఆదాయానికి, వినియోగానికి మధ్య ఉన్న సంబంధం**

33. వస్తువులను ఉత్పత్తి చేయడానికి ఉత్పాదక వస్తువులపై చేసే ఖర్చు? **జ. పెట్టుబడి వ్యయం**

34. మానవుల కోరికలను పరోక్షంగా తీర్చే వస్తువులను ఏమంటారు?

**జ. ఉత్పాదక లేదా మూలధన వస్తువులు**

35. సామ్యవాద ఆర్థిక వ్యవస్థలో ఉత్పత్తికి అయ్యే ఖర్చును ఎవరు భరిస్తారు? **జ. ప్రభుత్వం**

36. జాతీయ ఉత్పత్తిని ఎన్ని విధాలుగా లెక్కించవచ్చు?

**జ. 1) ఉత్పత్తి కారకాల దృష్ట్యా 2) మార్కెట్ ధరల్లో**

SAKSHI